## హరీశ్‌రావును కలిసిన తోటపల్లివాసులు

బెజ్జంకి, డిసెంబర్ 15: మండలంలోని తోటపల్లి గ్రామస్తులు మర్యాదపూర్వకంగా మాజీ మంత్రి హరీశ్‌రావును హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ గ్రామస్తులకు అండగా ఉంటానని, ఎవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. హరీశ్‌రావును కలిసిన వారిలో బీఆర్‌ఎస్ నాయకులు బోయినిపల్లి శ్రీనివాసరావు, గౌతంరావు, శంకర్, బాబు, సురేశ్ తదితరులున్నారు.

## కేసీఆర్ పాలనను తప్పు పట్టడం సరైంది కాదు

కొండపాక(కుకునూరుపల్లి), డిసెంబర్ 15: గవర్నర్ తమిళిసై ప్రసంగంలో కేసీఆర్ పాలనను తప్పుపట్టడం సరైంది కాదని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు నూనె కుమార్‌యాదవ్ అన్నారు. శుక్రవారం దుద్దెడలో విలేకరులతో మాట్లాడుతూ కేసీఆర్ సర్కార్ సబ్బండ వర్గాల సంక్షేమానికి పాటుపడిందన్నారు. కేసీఆర్ సంక్షేమ పథకాల పేర్లు మార్చడం తప్ప రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కొత్తగా తెచ్చిందేమీ లేదని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో తిమ్మారెడ్డిపల్లి సర్పంచ్ మల్లమారి రవీందర్, సోషల్ మీడియా అధ్యక్షుడు పాతకోటి లింగం, నాయకులు సున్నం భాస్కర్, సాదుపల్లి కనకసేనగౌడ్, చిక్కుడు భాను, ఎస్సీ సెల్ అధ్యక్షుడు పల్లె బాబు, ఎస్టీ విభాగం అధ్యక్షుడు కెమ్మెసారం శ్యామ్, మహమ్మద్ ముగ్దుమ్, బసవరాజు నవీన్, చందు, ఎండీ నయిముద్దీన్, సంతోష్, శివ, శ్రీధర్, భరత్, సాయికిరణ్ ఉన్నారు.

## 18, 19 తేదీల్లో న్యాక్ బృందం పర్యటన

సిద్దిపేట టౌన్, డిసెంబర్ 15: సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఈ నెల 18,19తేదీల్లో న్యాక్ బృందం సందర్శించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రసాద్ తెలిపారు. శుక్రవారం కళాశాలలో మాట్లాడుతూ సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల నాలుగో విడత న్యాక్ గుర్తింపు కోసం వెళ్తున్న సందర్భంగా బృందం సభ్యులు పర్యటించనున్నారని చెప్పారు. మూడు పర్యాయాల్లో మొదటిసారి బి గ్రేడ్, రెండు పర్యాయాలు ఏ గ్రేడ్ సాధించినట్లు తెలిపారు. న్యాక్ బృందం సభ్యు లు క్షేత్రస్థాయిలో పర్యటించి గ్రేడ్‌ను ప్రకటిస్తుందన్నారు. అధ్యాపకులు మధుసూదన్, వాసం శ్రీనివాస్, గోపాల్ సుదర్శనం ఉన్నారు.


## డ్రైనేజీని శుభ్రం చేసిన కౌన్సిలర్

దుబ్బాక, డిసెంబర్ 15: దుబ్బాక మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులో కమిషనర్, చైర్‌పర్సన్ నిర్లక్ష్యంతో తమ వార్డులోకి పారిశుధ్య కార్మికులు రావటం లేదని నిరసనగా శుక్రవారం సాయంత్రం వార్డు కౌన్సిలర్ ఆస సులోచన, ఆమె భర్త కోఆప్షన్ సభ్యుడు ఆస స్వామి పారిశుధ్య కార్మికుల అవతారం ఎత్తారు. వార్డులో చెత్తాచెదారం పేరుకుపోయి దోమలు, విష కీటకాలు విజృంభిస్తున్నాయని నిరసిస్తూ డ్రైనేజీని శుభ్రం చేశారు. పారిశుధ్య సమస్యపై పలుమార్లు మున్సిపల్ అధికారులు, చైర్‌పర్సన్ దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవటం లేదని ఆరోపించారు. ఈ విషయంపై కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.

## రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు దౌల్తాబాద్ ఎంజేపీ విద్యార్థులు

రాయపోల్, డిసెంబర్ 15: రాష్ట్ర స్థాయి స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బాల, బాలికల క్రీడోత్సవాలకు దౌల్తాబాద్ ఎంజేపీ గురుకుల పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ శోభారాణి, పీడీ వెంకట్‌రెడ్డి తెలిపారు. 16 నుంచి కామారెడ్డిలో రాష్ట్రస్థాయి హాకీ పోటీలు ఉంటాయన్నారు. అండర్ 14 విభాగంలో అరుణ్‌కుమార్, రిషికుమార్, అండర్ 17 విభాగంలో ఉమ్మడి మెదక్ జిల్లాకు చెందిన 11 మందితో కూడిన జట్టు రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. వనపర్తిలో 17 నుంచి 19 వరకు జరిగే రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు రాకేశ్, లోకేశ్, నిఖిల్, జగదీశ్, కిష్టారెడ్డి, శివప్రసాద్, గోపిచంద్, లోకేశ్, భరత్, కార్తీక్, హర్షవర్ధన్ ఎంపికయ్యారన్నారు.

## 'గౌరవెల్లి' కుడి కాల్వ పరిశీలన



కట్కూరు వద్ద కుడి కాల్వను పరిశీలిస్తున్న అధికారులు

అక్కన్నపేట, డిసెంబర్ 15: మండలంలోని గౌరవెల్లి ప్రాజెక్ట్ ప్రధాన కుడి కాల్వను శుక్రవారం డీఆర్డీఓ జయదేవ్ పరిశీలించారు. ప్రాజెక్ట్ డెలివరీ సిస్టం నుంచి కట్కూరు వరకు కాల్వను పరిశీలించారు. ప్రధాన కుడి కాల్వ గట్టుపై, కాల్వలో పెరిగిన చెట్లు, చెత్తాచెదారాన్ని ఉపాధిహామీ కూలీలతో తొలిగించనున్నట్లు తెలిపారు.

# ఐదేండ్లలో ఎంతో ప్రగతి సాధించాం



మాట్లాడుతున్న ఎంపీపీ శ్రీదేవీరాంచందర్‌రావు

సిద్దిపేటరూరల్, డిసెంబర్ 15: గడిచిన ఐదేండ్లకాలంలో శక్తివంచనలేకుండా గ్రామాల అభివృద్ధికి కృషి చేశారని సర్పంచులు, ఎంపీటీలను ఎంపీపీ శ్రీదేవీరాంచందర్‌రావు అభినందించారు. శుక్రవారం సిద్దిపేట రూరల్ మండలం సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ హరీశ్‌రావు ప్రోత్సాహం, ప్రజాప్రతినిధుల పనితీరుతో రూరల్ మండలంలోని గ్రామాలు గతంకంటే ఎంతో అభివృద్ధి చెందాయన్నారు. పెద్దలింగారెడ్డిపల్లి, పుల్లూరు గ్రామాలకు అవార్డులు రావడం సంతోషం కలిగించిందని తెలిపారు. పలుశాఖల అధికారులు గ్రామాల ప్రగతి నివేదికలను సభకు వివరించారు. సమావేశంలో వైస్ ఎంపీపీ యాదగిరి, ఎంపీడీవో కుమారస్వామి, ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీలు లతావెంకట్, సర్పంచ్‌లు సదాశివరెడ్డి, ఎర్వ రమేశ్, హంసకేతన్‌రెడ్డి, పల్లె నరేశ్ గౌడ్, ఎల దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయంతో సమగ్ర అభివృద్ధి



మాట్లాడుతున్న ఎంపీపీ పాండుగౌడ్

మర్కూక్, డిసెంబర్ 15: ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి మండలాభివృద్ధికి కృషి చేయాలని మర్కూక్ ఎంపీపీ తాండ పాండుగౌడ్ అన్నారు. శుక్రవారం మర్కూక్ ఎస్సీ ఫంక్షన్ హాలులో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో వివిధ శాఖల అధికారులు నివేదికలను చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాల్లో అసంపూర్తిగా ఉన్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ ఎంబరి మంగమ్మరాంచంద్రం, వైస్ ఎంపీపీ మంద బాల్‌రెడ్డి, ఎంపీడీవో ప్రవీణ్, తహసీల్దార్ చంద్రశేఖర్‌రావు, ఏవో నాగేందర్‌రెడ్డి, ఎంపీవో రాజలింగం, కోఆప్షన్ సభ్యులు సాహెర, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు రాజబోయిన కృష్ణయాదవ్, ఎంపీటీసీలు గోళి నరేందర్, లక్ష్మీనర్సమ్మ, తుమ్మ ధనలక్ష్మి, సర్పంచ్‌లు ప్రవీణ్, భాస్కర్, నర్సింలు, అశోక్, భాగ్య, గాయతి, ఎంఈవో ఉదయభాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

# అధికారులు నిబద్ధతతో పని చేయాలి



మాట్లాడుతున్న ఎంపీపీ గజ్జల సాయిలు

మిరుదొడ్డి, డిసెంబర్ 15: అధికారులు నిబద్ధతతో పని చేయాలని, సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా చూడాలని ఎంపీపీ గజ్జల సాయిలు, జడ్పీటీసీ సూకురి లక్ష్మీలింగం అన్నారు. శుక్రవారం మిరుదొడ్డి మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ అధ్యక్షతన జరిగింది. సమావేశం ప్రారంభం కాగానే ఆయా గ్రామాల సర్పంచ్‌లు తమ గ్రామాల్లో కల్లు దుకాణాలు ఇండ్ల మధ్యనే ఉండడంతో పలు సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయని, ఎక్సైజ్ అధికారులు పట్టించుకోవడం లేదని సభ దృష్టికి తీసుకువచ్చారు. అంతకుముందు ఇటీవల పదవీ బాధ్యతలు చేపట్టిన పీఏసీఎస్ చైర్మన్ లింగాల రాజలింగారెడ్డిని శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తక్షణమే ఎక్సైజ్ అధికారులు చర్యలు చేపట్టి కల్లు దుకాణాలపై చర్యలు తీసుకొని సమస్యలు పరిష్కరించాలని సూచించారు. వైస్ ఎంపీపీ పోలీసు రాజులు, పీఏసీఎస్ చైర్మన్ లింగాల రాజలింగారెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు తుమ్మల బాల్‌రాజు, ఎంపీడీవో రాజిరెడ్డి, తహసీల్దార్ గోవర్ధన్. ఎంఈవో ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న తపాలా ఉద్యోగుల సమ్మె



సిద్దిపేట టౌన్: సమ్మె చేస్తున్న గ్రామీణ తపాలా ఉద్యోగులు

సిద్దిపేట టౌన్/మద్దూరు(ధూళిమిట్ట), డిసెంబర్ 15: గ్రామీణ తపాలా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగులు జిల్లా కేంద్రం సిద్దిపేట హెడ్ పోస్టాఫీస్ వద్ద, మద్దూరు మండల కేంద్రంలోని ఉప తపాలా కార్యాలయం ఎదుట చేపట్టిన తపాలా ఉద్యోగుల నిరవదిక సమ్మె శుక్రవారం నాటికి నాలుగో రోజుకు చేరుకుంది. గ్రామీణ తపాల ఉద్యోగులకు 8 గంటల పని కల్పించి, పెన్షన్ సౌకర్యాన్ని కల్పించి, రెగ్యూలర్ చేయాలని డిమాండ్ చేశారు.



స్తంభాలు ఏర్పాటు చేస్తున్న కార్మికులు

## కొత్తపల్లిలో విద్యుత్ సమస్యలకు చెక్

రాయపోల్, డిసెంబర్ 15: ఇచ్చిన మాట ప్రకారం నిధులు విడుదల చేసి గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించిన మాజీ ఎంపీ, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డికి రాయపోల్ మండలం కొత్తపల్లి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. గతంలో దౌల్తాబాద్, గజ్వేల్ రహదారి నుంచి కొత్తపల్లి వరకు రెండు కిలోమీటర్ల పరిధిలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు ప్రభాకర్‌రెడ్డికి వినతిపత్రాలు అందించారు. ఆయన చొరవతో దారి పొడవునా విద్యుత్ స్తంభాల ఏర్పాటు ప్రక్రియ శుక్రవారంతో పూర్తయ్యింది. ఆర్‌అండ్‌బీ రోడ్డు నుంచి కొత్తపల్లి వరకు మొత్తం 30 స్తంభాలు ఏర్పాటు చేసి విద్యుత్ సమస్యలు పరిష్కరించడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## మంత్రిని కలిసిన నాచగిరి ఉద్యోగులు



మంత్రి కొండా సురేఖతో నాచగిరిక్షేత్ర ఉద్యోగులు

వర్గల్, డిసెంబర్ 15: దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని మంత్రి స్వగృహంలో వర్గల్ మండలం నాచగిరి క్షేత్ర ఉద్యోగుల బృందం మర్యాదపూర్వకంగా కలిసి మంత్రికి పుష్పగుచ్ఛం అందజేశారు. కార్యక్రమంలో ఈవో ఎస్.అన్నపూర్ణ, ప్రధానాచార్యులు కృష్ణమాచార్యులు, జగన్నాథాచార్యులు, సీనియర్ అసిస్టెంట్ సుధాకర్‌గౌడ్, సిబ్బంది నరేందర్ గౌడ్, తదితరులు ఉన్నారు.

## లోక్ సభ ఎన్నికలకు సిద్ధం కావాలి



మాట్లాడుతున్న ఈటెల రాజేందర్

గజ్వేల్‌అర్బన్, డిసెంబర్ 15: అసెంబ్లీ ఎన్నికలతో గజ్వేల్ బీజేపీ శ్రేణుల్లో నూతనోత్సాహం కనిపిస్తున్నదని, ఇదే ఉత్సాహంతో లోక్ సభ ఎన్నికలకు సిద్ధం కావాలని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు ఈటెల రాజేందర్ పిలుపునిచ్చారు. గజ్వేల్‌లోని ప్రజ్ఞా గార్డెన్స్‌లో శుక్రవారం బీజేపీ గజ్వేల్ పట్టణ, మండల నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమవేశానికి హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో బీజేపీ గజ్వేల్ నియోజకవర్గ కోకన్వీనర్ బండారి మహేశ్, ఎల్కంటి సురేశ్, గజ్వేల్ పట్టణాధ్యక్షుడు ఉప్పల మధుసుదన్, మండలాధ్యక్షుడు పంజాల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీలను అమలు చేయాలి

చేర్యాల, డిసెంబర్ 15: రాష్ట్రంలో అధికార పగ్గాలు చేపట్టి కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో పొందుపర్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి కోరారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం రాళ్లబండి శశిధర్ అధ్యక్షతన సీపీఎం విస్తృత స్థాయి సమావేశం జరిగింది. నాయకులు శెట్టిపల్లి సత్తిరెడ్డి, కొంగరి వెంకట్‌మావో, ఆలేటి యాదగిరి, బద్దిపడగ కృష్ణారెడ్డి, చొప్పరి రవికుమార్, బండకింది అరుణ్‌కుమార్, దాసరి ప్రశాంత్, శారద తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

మద్దూరు(ధూళిమిట్ట), డిసెంబర్ 15: వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మద్దూరు మండలంలోని రేబర్తి గ్రామ పంచాయతీ కార్యదర్శి మాధవ్‌జాదవ్ అన్నారు. శుక్రవారం గ్రామంలో డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. పంచాయతీ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి పరిసరాల్లో నిల్వ ఉన్న నీటిని తొలిగించారు. డంపింగ్‌షెడ్‌లో వర్మీ కంపోస్టు ఎరువును తయారు చేశారు. కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు యశోద, కనకలక్ష్మి, కవిత, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## సిద్దిపేటలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

సిద్దిపేట అర్బన్, డిసెంబర్ 15: కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడం, పథకాలు అర్హులకు అందేలా చేయడమే లక్ష్యంగా వికసిత్ భారత్ సంకల్ప యాత్ర చేపట్టామని కేంద్ర టెక్నికల్ మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి, వికసిత్ భారత్ సంకల్ప యాత్ర జిల్లా ఇన్‌చార్జి, ప్రభారీ అజయ్ గుప్తా తెలిపారు. శుక్రవారం సంకల్ప్ యాత్ర నిర్వహణపై కలెక్టరేట్‌లో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. అదనపు కలెక్టర్(రెవెన్యూ) శ్రీనివాస్‌రెడ్డి, డీఆర్‌డీవో జయదేవ్ ఆర్య, ఎల్‌డీఎం సత్యజిత్ పాల్గొన్నారు.

B.Ed
Management
Seats are Available
With or Without Entrance
9849883984, 8074291792,
9059603254
Deccan College of Education
Pamulaparthy, Gajwel,
Siddipet Dist